# అమృతవల్లి

అమ్మ నీ హృదయము
అమృతభాండము
నువ్వెంత పంచినా
ఇసుమంత తగ్గదు
మేమెంత తాగినా
మా తనివి తీరదు
నీ పేగు తెంచి
ప్రాణము పోసేవు
జోల పాడీ
నన్ను నిద్రపుచ్చేవు
నీ చేయి నందించి
నడక(నడవడిక) నేర్పావు
కష్టములు, నష్టములు
నువ్వు భరియించి
సంతసము మాత్రము
మాకు పంచిపెట్టావు

కనురెప్పలా మమ్ము
కాపాడినావు
మాబాగు, నీ బాగుగా నెంచి
మరింత వర్ధిల్లమని
దీవెనలు ఇచ్చేవు
నీదు రూపును దాల్చి కన్నయ్య
సర్వాంతర్యామియై జగమున
తన ప్రేమ పంచాడు
సాటిరారు తల్లి
ఇలను నీ కెవ్వరు
మోకరిల్లి నీకు
వందనము సమర్పించెదను
అందుకొనుము తల్లి
నా ఋణము కొంతైన తీరగా

**- చొక్కాకుల వెంకటప్రసాద్**